జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 23 ఆగస్టు 2025
పేజీలు : 10

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం



పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని,ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి.శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో,అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, వైష్ణవి మేర్ల,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఎస్పీ శ్రీనివాస్ రావులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

# రాష్ట్రంలో..హెలీ టూరిజం ఏర్పాట్లకు కృషి

హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు

హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు

ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సోమశిల, నల్లమల, అమరగిరి ఐలాండ్, ఈగలపెంట ప్రాంతాల్లో వెల్‌నెస్ స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన







## ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన

# అభివృద్ధి పనుల జాతర..

ఒకే రోజు "రూ.23 కోట్ల 22 లక్షల" పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

- నేడు గ్రామాలలో నెలకొన్న పండగ వాతావరణం- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

# మెడిటేషన్ శిక్షణలో వనపర్తి జిల్లా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు

పెబ్బేరుఆగస్టు (ప్రజా జ్యోతి) బీవనపర్తి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల గద్వాల్ జిల్లాలో ఆర్ట్ ఫుల్ నెస్ ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి కళాశా లలో విద్యార్థులకు భయము ఒత్తిడి ఆందోళన నుండి విముక్తి చేయడానికి, విద్యార్థి కౌన్సిలర్ గా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అపాయింట్ అయిన అధ్యాపకులకు, తేదీ 21.8.25 నుండి, 22.8 2025 వరకు, అధ్యాపకులకు రెండు రోజుల మెడిటేషన్ యోగ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి , గురికాకుండా, మన హద్దుల తెరలు లేకుండా, మనల్ని సంపూర్ణంగా చేసి, తద్వారా ప్రపంచాన్ని నూతన దృక్పథంతో చూసేలాగా చేస్తుందని హార్ట్ఫుల్నెస్ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో కన్హ శాంతి వనం రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో శిక్షకురాలు లలిత, శరత్, బాలస్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో చివరి రోజు గద్వాల్ జిల్లా విద్యాధికారి హృదయ రాజ్ పాల్గొని విద్యార్థుల మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, బీరయ్య, వెంకటకృష్ణ, యాదగిరి, వెంకటేష్, కురుమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ కుమార్, కల్పన, సువర్ణ, సాజిదా బేగం అధ్యాపకులు పాల్గొన్నారు

# జోగులాంబ ఆశీస్సులు తీసుకున్న సమాచార హక్కు చట్టం కమిషనర్లు

**ఆర్ టి ఐ సామాన్య ప్రజలకు వజ్రాయుధము**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 22:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు,శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి,వైష్ణవి మెర్ల,దేశాల భూపాల్ రావు లతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.విఘ్నేశ్వర పూజని ర్వహించారు అనంతరం జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన జోగులాంబ ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులు,సహాయ పౌర సమాచార అధికారులు, అప్పిలేట్ అథారిటీ అధికారులతో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. 2005 పార్ల మెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను



అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు. దాదాపు రెండేళ్లపాటు ఆర్టీఐ కమిషనర్ నియామకం జరగకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 17 వేలకుపైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపాలనే లక్ష్యంతో జిల్లా వారీగా పర్యటనలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. కమిషన్ సభ్యులు ఇప్పటికే ఏడు జిల్లాల్లో పర్యటించి, అక్కడి ప్రజల సమస్యలను విని అనేక కేసులను పరిష్కరించినట్లు తెలిపారు ఆర్టీఐ చట్టం సామాన్యుడి వజ్రాయుధని, ఈ వజ్రాయుధని సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే దిశగా వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయరాదని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, అలంపూర్ తహసీల్దార్ మంజుల, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాకుల వాటర్ మ్యాన్ ను సన్మానించిన ఎమ్మెల్యే

? **అడ్డాకుల. ఆగస్టు 23( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన వాటర్ మ్యాన్ ఏసేపు సేవలకు గుర్తింపుగా శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కషాలువాతో ఏసేపును ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతర



కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏసేపు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, డీసీసీ కార్యదర్శి రంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, అడ్డాకుల, మూసాపేట, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, శెట్టి శేఖర్, నాయకులు దశరథరెడ్డి, మేఘనాథ్, తిరుపతయ్య యాదవ్, కుమ్మరి రాములు, శేఖర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు, పాల్గొన్నారు.

## ఇంటి ముందర పరిశుభ్రంగా ఉంచుకోండి..



**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** ఇంటి ముందర పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు. మున్సిపాలిటీ కేంద్రంలో శు క్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటి యజమానులు ఇంటి ముందర పరిశుభ్రంగా ఉంచుకోవాలని దాని వలన ఎలాంటి వ్యాధులు రావని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీత నాయక్. ఆశ వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

**జిల్లా వైద్యాధికారి కృష్ణ..**



**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** వర్షాకాలం వివిధ రకాలకు సంబంధించిన వ్యాధుల పట్ల సందర్భంగా ప్రజలు అప్రమతంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ కోరారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికార డా. కృష్ణ , దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్సోనికుంట్ల గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ రోగి ఇంటిని సందర్శించారు. మరియు రోగి ఆరోగ్యాస్థితి వివరాలుకనుక్కున్నరు.. ప్రస్తుతం ఈ సందర్శన సందర్భంగా గ్రామ పరిసరాలను పరిశీలించి, దోమల వృద్ధిని నివారించేందుకు నీరు నిల్వచేసే ప్రదేశాల్లో ఏ ఎల్ ఓ ఆక్టివిటీస్ మరియు ఆయిల్ బాల్స్ వేయడం పర్యవేక్షించారు అదనంగా, ఆయన గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మరియు అంగన్వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు.ఈ సందర్శనలోపాటు వైద్యాధికారి , తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారి శరత్ చంద్ర,ఎంపీవో మరియు మండల ప్రత్యేక అధికారి ఆశ వర్కర్ల సూపర్వైసోర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం..



**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గురుకొండ గ్రామంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగినది మరింతగ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు వేయడం జరిగినది నాయకులు చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం తాము నిరంతరంగా కృషి చేయడం జరుగుతుందని నాయకులు అన్నారు. అలాగే మండల పరిధిలోని అజిలాపురం గ్రామంలో ఆర్ ఐ శరత్ నాయక్, పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

:సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ.శ్రీనివాస్ రావు



**గద్వాల ఆగస్టు22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని,ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి.శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో,అపిలేట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, వైష్ణవి మేర్ల,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఎస్పీ శ్రీనివాస్ రావులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత,బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు.ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటన్నారు.పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి,పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్ టి ఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా,చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు.గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని,వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఇప్పటివరకు ఎనిమిది జిల్లాల్లో పర్యటించి కేసులను అక్కడికక్కడే పరిష్కరించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని,ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు.అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని,చట్టం అమలులో దేశంలో ప్రపంచ స్థాయి 8వ స్థానంలో ఉన్నదని, రాబోయే రోజులలో నెంబర్ వన్ గా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని,ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.అన్ని శాఖల అధికారులు 4-1బి,సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు.ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని,జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ,యాక్ట్ లో 31 సెక్షన్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు.జిల్లాలో గత సంవత్సరం నుండి.అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు దేశాల భూపాల్,వైష్ణవి మేర్ల అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ,పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం స.హ.చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం కమిషనర్లను శాలువ,మెమెంటోలతో కలెక్టర్, ఎస్పి లు సత్కరించారు.సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు.సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ అలివేలు, వివిధ శాఖల పిఐఓ లు,అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దయానంద విద్యామందిర్ లో శ్రావణి యజ్ఞం పూర్ణాహుతి

యజ్ఞాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మేధస్సు మెరుగుపడుతుంది: డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** శ్రావణమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఆర్యసమాజ్ దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో ద్వివిదివసీయ శ్రావణి వేద ప్రచార కార్యక్రమంలో భాగంగా వేదప్రచార శ్రావణి జ్ఞాన యజ్ఞాన్ని పుణ్య దంపతులచే ప్రారంభించడం జరిగింది. ఇట్టి వేద ప్రచార శ్రావణి జ్ఞాన యజ్ఞంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని యజ్ఞ పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రామ్ చరణ్ పండిత్ జీ ఆధ్వర్యంలో వందమంది పుణ్య దంపతులు,పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయులచే పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఇట్టి శ్రావణి జ్ఞాన యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారికి ప్రకృతిని ఎలా కాపాడుకోవాలన్న విధివిధానాలపై ధార్మిక నైతిక విలువలు పెంపొందించేందుకు యజ్ఞాలు నిర్వహించి చిన్నారి విద్యార్థినీ విద్యార్థుల మేధస్సును మెరుగుపరిచే విధంగా కృషి చేస్తున్న పాఠశాలలు ఏవైనా ఉన్నాయి అంటే అవి దయానంద విద్య మందిరాలే అని ఆయన కొనియాడారు. అంతేకాకుండా యజ్ఞాలు నిర్వహించడం వల్ల వాతావరణ కాలుష్య నిర్మూలన జరిగి ఆరోగ్యకరమైన జీవితం కొనసాగించేందుకు స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. పాఠశాలలో ఇంతటి చక్కటి వాతావరణంలో యజ్ఞాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శివ శరణప్ప,మండల విద్యా శాఖ అధికారి అనిల్ కుమార్ గౌడ్,దయానంద విద్యామందిర్ పాఠశాల నిర్వాహకులు కర్ని స్వామి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ప్రసన్న బలరాం రెడ్డి,కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేశ్,డాక్టర్ శ్రీరామ్,దేవరింటి నరసింహారెడ్డి, పండిత్ జి రామ్ చరణ్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు, పాఠశాల ప్రధాన ఆచార్యులు కర్ని లక్ష్మి, సుకన్య శేఖర్,కట్ట వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు కునాల్, శ్రీలత,సంధ్య,శిల్ప, నాగవేణి, భాగ్య, అగస్త్య, ప్రదీప్, పుణ్య దంపతులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ? కేటీఆర్ గారు..... నిజాలు తెలుసుకుని మాట్లాడండి...

? దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**? అడ్డాకుల. ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి )** కల్వకుంట్ల తారక రామారావు గారు.......నిజాలు తెలుసుకుని మాట్లాడండి.... ఇది నీ స్థాయికి.....ని హోదాకు సరిపోదు...అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, ప్రస్తుతం చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంచి పనులు చేసుకుంటే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, ప్రతిపక్షాలు విమర్శించే దానిలో నిజాలు ఉంటే ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలను మభ్య పెట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపల్ కమిషనర్ గా ఎస్ వి జానకిరాం సాగర్



**గద్వాల ఆగస్టు 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**గద్వాల పట్టణం నూతన మున్సిపల్ కమిషనర్ గా ఎస్.వి జానకిరాం సాగర్ బాధ్యతలు చేపట్టారు.శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జానకి రామ్ సాగర్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే' కా చెరువుని' పరిశీలించి అధికారులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు 22:నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో వినాయక విగ్రహాలు వేసే గణేష్ మార్గ్ పరిశీలించి గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్లలో విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు లేకుండా చూడాలని, గుంతలు పడ్డ రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులకు సిఐ సైదులు,ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే ' కా చెరువుని' పరిశీలించి అక్కడ క్లీనింగ్, బారి కెట్స్ ఏర్పాటు, లైటింగ్ తదితర ఏర్పాట్ల గురించి పరిశీలించి నిమజ్జనం చేసే సమయానికంటే ముందు అని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ అధికారి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, మండపాల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మార్గ్ ను పరిశీలించిన అధికారుల బృందం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నారాయణపేట జిల్లా పట్టణ కేంద్రంలో మక్తల్ పోలీస్ అధికారులు సీఐ రామ్ లాల్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఎమ్మార్వో సతీష్ కుమార్, ఎంపీడీవో, మున్సిపల్,విద్యుత్ శాఖ అధికారుల బృందంతో కలిసి గణేష్ మార్గ్ ను పరిశీలించి ఆ మార్గంలో ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్ లో మొదటగా అంబేద్కర్ చౌరస్తా, ఆజాద్ నగర్, కర్నే రోడ్, బాపన్ గేరీ, వాకిటి గేరి, యాదవ్ నగర్, మారుతి నగర్, నల్లజానమ్మ టెంపుల్, మినీ ట్యాంక్ బండ్ వరకు విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ వైర్లు మరియు రోడ్డుపై గుంతలను ప్యాచ్ వర్క్ చేయాలని సిఐ రామ్ లాల్ తెలిపారు. అలాగే గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో ప్రార్థన మందిరాల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ దగ్గర బ్యారి కేట్స్ ఏర్పాట్లు, చెరువు చుట్టూ క్లీనింగ్, క్రేన్, లైటింగ్ ఏర్పాటు తదితర విషయాల గురించి చర్చించి పై అధికారులకు తెలిపి ముందస్తు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

# గుడిలో ఇచ్చిన హామీల సంగతేంటో తేల్చాలి

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పేరుతో అమాయకులకు టోపీ పెట్టేశారు**
**క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణం అక్కడే ఎందుకు నిర్మిస్తున్నారు**
**పథకాల పేరుతో మంత్రులతో ఫోటోలు దిగి సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు**
**గత రెండేళ్ల నుంచి జడ్చర్లలో వెంచర్ల సంఖ్యా తగ్గడానికి కారణం ఎవరు**
**రాష్ట్ర మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



జడ్చర్ల, ఆగస్టు 22, ప్రజా జ్యోతి బీ భూ నిర్వాసితులకు నేనున్నానంటూ గుడిలో ప్రమాణం చేసిన విషయం మరచిపోయి, అనవసరమైన ఆరోపణల పేరుతో నియోజకవర్గానికి కేటాయించాల్సిన సమయాన్ని వృధా చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ఆరోపించారు. శుక్రవారం జడ్చర్ల బాదేపల్లి పెద్దగుట్టపై శ్రీ రంగనాయక స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి అనవసరమైన విషయాలకు సమయం కేటాయించకుండా అభివృద్ధి పనులకే తన విలువైన సమయాన్ని ఇవ్వడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారని అన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు తమ హయాంలో 70 శాతం పనులు పూర్తి చేశానని, మీ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావలసిన ఎలాంటి పనులు చేయకుండా ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారని అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పేరుతో దేవుళ్ళపై ప్రమాణం చేసి ఇస్తామన్న పరిహారాల ముచ్చట మరిచిపోయారా ఎద్దేవ చేశారు. భూ పరిహారాన్ని ఆరు లక్షల నుంచి 16 లక్షలకు పెంచుతామన్న మాట ఎక్కడ ఉందని, ఇళ్ల పరిహారాలు 15 లక్షల నుంచి 25 లక్షలకు పెంచిస్తామన్న మాట నిలబెట్టుకున్నారా అని గుర్తు చేశారు. ఇటీవల బాధితులు రిజర్వాయర్ కట్టపై ధర్నాకు కూర్చోవడంతో పత్రికాముఖంగా ఇచ్చిన హామీల సంగతేంటో ఒకసారి గుర్తుకు చేసుకోవాలని ఆరోపించారు. మీరు ఇచ్చిన హామీల ప్రకారం 9 లక్షల టోపీ పెడుతూనే చికెన్ రైస్ తినబెట్టి, భూ నిర్వాసితులను మభ్యపెట్టి ఇంటికి పంపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ముడా నిధులను దారి మళ్లించిన విషయం సరైనది కాదని, జడ్చర్ల పట్టణంలో ఈ రెండేళ్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేయాలంటేనే జంకుతున్నారని ఆరోపించారు. గతంలో మా హయాంలో నిర్మించిన ఆసుపత్రి నీటిలో ఉందని చెప్పిన మీరే, ఇటీవల నిర్మితమవుతున్న క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణాన్ని అక్కడే మీరు ఎందుకు చేపడుతున్నారు జడర్ల ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర స్థాయిలో ఉన్న మంత్రులతో అభివృద్ధి పథకాల పేరిట ఫోటోలు దిగి సోషల్ మీడియాలో హల్చల్ చేయడం తప్ప జడ్చర్ల ప్రజలకు ఒరిగేది, చేసిందేమీ లేదని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలు తప్ప మరి ఏమీ లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, దేవా, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, తొలిముడా డైరెక్టర్ బి. శ్రీకాంత్, నేతలు నరసింహ ముదిరాజ్, వంగూరి నరసింహ, కొండల్, పి. అంజి బాబు, కరాటే శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలి

**-బీజేపీ మాగనూర్ క్రిష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** గత కొన్ని రోజుల కిందట ఎడతెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలకు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు గుంతల మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నది గుర్తించి వెంటనే రహదారులను మనమతులు చేయాలని బీజేపీ మాగనూర్ క్రిష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ క్రిష్ణ ఉమ్మడి మండలంలోని అనేక గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎక్కడికక్కడ రోడ్లు దెబ్బతిని గుంతల మయమై రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై సంబంధిత అధికారుల దగ్గర మాట్లాడడం జరిగింది. కావున ఎందరో విద్యార్థులు విద్యానభ్యశించాడని మక్తల్ కు ఆయా గ్రామాల వస్తుంటారు అదేవిదంగా ఆయా గ్రామాల ప్రజలు నిత్యావసరాలు ఆరోగ్యం, వాణిజ్య అవసరాలు వందలాది ప్రజలు తిరుగుతుంటారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వర్షాలకు దెబ్బతిన్నటువంటి గ్రామాల ప్రధాన రహదారులను మరమ్మతు చేసి బస్సులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలకు భారతీయ జనతా పార్టీ తరపున అండగా నిలుస్తూ ఉద్యమం చేస్తామని తెలిపారు.

## ఈ నెల 28న, ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం



నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 (గురువారం) ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులు బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టులను వెంట తెచ్చుకోవాలని,ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఓటర్ కార్డు,ఏదేని ఒక గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## శుబ్రత ఫుట్బాల్ టోర్నమెంట్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు మొదటి స్థానం



**నాగర్ కర్నూల్ (టౌన్)ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి** 64వ,శుభ్రత్ ఫుట్బాల్ టోర్నమెంట్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన అండర్ 17 బాయ్స్ జిల్లా స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ మొదటి స్థానం సాధించింది.ఈ నెల 25 మరియు 26 న రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో జట్టు పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఫాతిమా రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ జగదీష్,పి.ఈ.టిలు వీరప్ప, రామన్ గౌడ్ అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా మొదటి స్థానం నిలపాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం



**పెబ్బేరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు మెయిన్ గేట్ నుండి స్కూలుకు వెళ్లే రహదారి లో వర్షం నీరు నిలువ ఉండడం వల్ల స్కూలుకు వెళ్లడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్ని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఖాజా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, పకీరయ్య మోసిన్, సిడి బుచ్చయ్య నర్సింహులు, పిడి కమలాకర్ మంజునాథ్ తదితరులు వినతి పత్రాన్ని అందించారు,

# పనుల జాతర 25 కు శ్రీకారం

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పల్లెల ప్రగతికి, ప్రజల జీవనోపాదులు మెరుగుపర్చేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో రెండో విడత 'పనుల జాతర' కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో పనుల జాతర 2025 లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను,గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పనుల జాతర-2025' కార్యక్రమానికి శుక్ర వారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తుంది. కొత్త పనులకు భూమిపూజ చేయనుంది. పనుల జాతరలో భాగంగా జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర మహాత్మా గాంధీ జాతీయ పిట్ కు, పాప్యా నాయక్, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత కు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఉద్యాన మొక్కల ప్లాంటేషన్ లో భాగంగా సీత్యా మహిళా పొలం గట్టు మీద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. పొలంలో గట్టు



మీద 60 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల లో బెస్ట్ వర్కర్ గా నేనావత్ శంకర్ ను, ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పూర్తి చేసుకున్న నేనావత్ గోపాల్ ను కలెక్టర్ సన్మానించారు. పనులు ప్రారంభం చేయడానికి లబ్ధిదారులు పండ్ల తోటల కింద .బాబ్య నాయక్..మామిడి పండ్ల తోటలు , సీత్యా గోపాల్.. కొబ్బరి మొక్కలు.. ఇంకుడు గుంత సాయి కుమార్ భీచ్య.. లకు కలెక్టర్ వర్క్ ఆర్డర్స్ అందించారు..కార్యక్రమంలో పాల్గొన్న వారి వివరాలు.... ఎంపిడిఓ విజయ కుమార్, ఎంపీ ఓ సరోజ, డీ అర్ డి ఎ కార్యాలయం నుండి కార్యక్రమ ప్రత్యేక అధికారి శోభా రాణి, ఏ పి ఓ విజయ భాస్కర్, కృష్ణయ్య, శిరీష, ఆనందం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

??జడ్చర్ల మండలం గంగాపూర్ పి. హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్లి

??ఆసుపత్రి నిర్వహణ,ఆవరణలో అపరిశుభ్రత పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పి. హెచ్.సి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్ పి హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి. హెచ్.సి ఆవరణలో వర్షానికి విరిగిపోయిన చెట్టు అలాగే ఉండడం, బయట చెత్తాచెదారం పడి ఉండి చూసి పి. హెచ్.సి లోపల పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పి. హెచ్.సి. నిర్వహణ బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది పని తీరు మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పి. హెచ్. సి ఆవరణ, గదులు, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలించారు . ఇప్పటివరకు ఎంతమంది ఓ.పి.నమోదు అయ్యారు అని అడగగా 64 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. పి. హెచ్. సి కి ఎటువంటి కేసులు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. జ్వరం, దగ్గు, కోల్డ్, ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారు అని కలెక్టర్ కు వివరించారు. డెంగ్యూ కేసుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. జులై నెలలో 5 డెంగ్యూ కేసులు నమోదు జరిగినట్లు, ఆగస్టు నెలలో ఎటువంటి కేసులు లేవని తెలిపారు. ఆసుపత్రిలో మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు. రక్త పరీక్ష లు తీసుకున్న వాటిని టి హబ్ కు ఎప్పుడు పంపిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కింద 64 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణం లో ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్, మండల అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు









:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఆగస్టు22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శుక్రవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో అనుకున్న స్థాయిలో నిర్మాణ పనులు వేగవంతంగా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తపరిచారు.అయిజ మండలంలో పరిస్థితి చెప్పుకోదగ్గ పురోగతి లేనందున నిర్లక్ష్యం వహించిన ఎంపీడీవోను వెంటనే బదిలీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణానికి అవసరమైన ఇసుక,మట్టి తదితర సదుపాయాలు కల్పించినప్పటికి,నిర్మాణ పనులలో ఆశించనంత పురోగతి కనిపించడం లేదన్నారు.నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.కొంతమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఎంపీడీవోలు తెలుపగా,అట్టి లబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ నుండి తొలగించాలని సూచించారు.ప్రభుత్వం ఆశించిన మేరకు వచ్చే పది రోజులలో గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సభ్యులకు రుణాలు అందించే విధంగా ఏపీఎంలు రుణాలు అవసరం ఉన్న వారిని గుర్తించి అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు సెర్ప్,మెప్మా ద్వారా రుణాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. లబ్దిదారులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి,త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలని,వచ్చేవారం నిర్వహించే సమావేశం వరకు నిర్మాణపు పనులలో గణనీయమైన పురోగతి సాధించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింగరావు,డిపిఓ నాగేంద్రం, గృహ నిర్మాణ శాఖ డి ఈ,ఏ ఈ లు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎం లు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ చేసిన ఎంపీడీవో సాయి లక్ష్మి



**దామరగిద్ద ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం నూతన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ ఎంపీడీవో సాయి లక్ష్మి కార్యక్రమం చెప్పటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో పేదలకు నూతన ఇండ్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి సాయిబాబా ఎంపీవో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కళావతి గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి భగవంతు గోవింద్ రెడ్డి సురేందర్ రెడ్డి సదానందం కిష్టారెడ్డి గురుమూర్తి శ్రీనివాస్ మండల నాయకులు ఖాజా ఆనంద్ మాణిక్యప్ప వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డీజే లకు అనుమతి లేదు







:సిఐ సైదులు,ఎస్సై విజయ్ కుమార్

**మద్దూరు పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు 22:**గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు కల్పించారు.శుక్రవారం మద్దూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిఐ,ఎస్ఐ,కమిషనర్ వివిధ శాఖ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు,విద్యార్థులు,చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల నిర్వహించుకోవడానికి డీజే లను నిషేధిస్తున్నట్టు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిఐ,ఎస్ఐ తెలిపారు.రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎసై హెచ్చరించారు. ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, షేర్ బ్యాండ్ తో పండుగలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే విధంగా ప్రజలు ఉత్సవల కమిటీ ఆర్గనైజర్స్ యువతకు దిశ నిర్దేశం చేయాలని అలాగే జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని, రాష్ట్రంలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వివిధ శాఖ అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండల వివిధ గ్రామ యువకులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర







పనుల జాతర - 2025 కార్యక్రమాన్ని ధన్వాడలో అట్టహాసంగా ప్రారంభించిన

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట జిల్లా పప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు22:**వివిధ రకాల అభివృద్ధి పనుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టే అంగన్ వాడీ భవన నిర్మాణానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెంకట్రామ రెడ్డి, డీఆర్ డీ ఏ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. అలాగే ధన్వాడ ప్రధాన రహదారికి పక్కన గల ప్రభుత్వ స్థలంలో రూ. 3 లక్షల నిధులతో నిర్మించే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి సైతం భూమి పూజ చేశారు. అనంతరం నారాయణ పేట మండలంలోని లింగం పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్వచ్ఛ భారత్ మిషన్, పీ.ఆర్) కు సంబంధించిన రూ.17.51 కోట్ల నిధులతో జిల్లాలో 2190 చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాలు, అదేవిధంగా వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా లింగంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఒకే ఒక్క ఉపాధ్యాయురాలితో కొనసాగుతోందని స్వయంగా సదరు ఉపాధ్యాయురాలే జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ డీఈఓ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూజ,ఎం పి డి ఓ లు వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా షి టీమ్ ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కళాబృందం సభ్యులతో సమావేశం నిర్వహించిన

జిల్లా ఎస్పీ డి.జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 22:** జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో భరోసా షి టీమ్ ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కళాబృందం సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిఐడి ఎస్పీ అన్యోన్య జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రజల్లో ముఖ్యంగా మహిళలు బాలికలు విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు భరోసా షి టీమ్ కళాబృందం సభ్యులు సమన్వయంగా పని చేయాలి అన్నారు. జిల్లాలోని పాఠశాలలు కళాశాలలు బహిరంగ ప్రదేశాలు గ్రామీణ ప్రాంతాలు సున్నితమైన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలి.మైనర్ డ్రైవింగ్ వంటి సమస్యలను అరికట్టడానికి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయాలి. అలాగే ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, గృహహింస, మహిళలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలి. ప్రతి టీమ్ సభ్యుడు సమన్వయం, సమయపాలన, పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్ బి రత్నం. డి సి ఆర్ బి రమణా రెడ్డి.సిఐడి ఇన్స్పెక్టర్ లక్మన్. వుమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు భరోసా ఇంచార్జ్ వుమెన్ ఎస్సై సుజాత .అలాగే భరోసా షి టీమ్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ మహేష్ గౌడ్ ను సన్మానించిన మద్దూర్ మండల రేషన్ డీలర్లు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు** 22:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల తహశీల్దార్ మహేష్ గౌడ్ ఉత్తమ ఉధ్యోగ అవార్డు ను శుక్రవారం అందుకున్నారు.ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ గా వస్తుంది. ప్రజలకు రైతులకు సమస్య వచ్చిన వెంబడే పరిష్కరించే దిశగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన తహశీల్దార్ మహేష్ గౌడ్ మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మద్దూరు మండల రేషన్ డీలర్లు తహసీల్దార్ మహేష్ గౌడ్ ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల డీలర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర..






ఒకే రోజు "రూ.23 కోట్ల 22 లక్షల" పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

- నేడు గ్రామాలలో నెలకొన్న పండగ వాతావరణం
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర మొదలైందని నేడు గ్రామాలలో పండగ వాతావరణం కనిపిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పనుల జాతరలో భాగంగా ఒకేరోజు 23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు వనపర్తి జిల్లాలోని పలు మండలాల్లో పలు గ్రామాలలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 18 నెలల్లో మొత్తం రూ: 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కేవలం, పేపర్లకు రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గ్రామాలలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టడంతో గ్రామాలలో నేడు పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా, వైద్యం పరంగా, మహిళలకు స్వయం ఉపాధిపరంగా, ప్రతి రంగంలోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కొత్త అంజనమ్మ నూతనంగా నిర్మించుకున్న నాటు కోళ్ల పెంపకం ఫామ్ ను ప్రారంభించారు. అదే విధంగా ఖిల్లా ఘనపురం మండలం సల్కలాపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, మత్స్యకారుల కమ్యూనిటీ భవన నిర్మాణం, వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం, అంకూరు గ్రామం వనపర్తి రోడ్డుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్, చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండ్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, వెంకట్రావు, క్యామ వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, ఆగారం ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖ అధికారులు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ.




**ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**బీ(ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులపై ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నిర్వహిస్తున్న పి ఆర్ టి యు టి ఎస్ మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పెబ్బేరు పట్టణంలో ఎం ఆర్ సి భవనం నందు పెబ్బేరు మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి చిన్న రాములు, బి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి డి దయానంద్ రాష్ట్ర మహిళా కార్యదర్శి షర్మిష్ట దేవి పి ఆర్ టి యు టి ఎస్ పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్ , మహిళా కార్యదర్శి సుమతి ప్రాథమిక సభ్యులు సుదర్శన్ రంగస్వామి , అరుంధతి , పావని తదితరులు పాల్గొన్నారు.లి

# గణేష్ మార్గ్ ను పరిశీలించిన అధికారుల బృందం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 22 ఆగస్టు (ప్రజా జ్యోతి)** రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ల ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే కొండ రెడ్డి పల్లి చెరువు మరియు గణేష్ మార్గ్ ను పరిశీలించి ముందస్తు తీసుకోవాల్సిన చర్యల గురించి రామ్ చందర్, డిఎస్పి లింగయ్య లు అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కొండ రెడ్డి పల్లి చెరువు నుండి జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్ ను మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్, గుడ్ లక్ కమాన్, హజారి హోటల్, మాసుమలీదర్గా, అంబా భవాని టెంపుల్, చౌడేశ్వరి టెంపుల్, కాలమ్మ గుడి, ఉట్కూర్ మజీద్ మెయిన్ రోడ్, ఓల్డ్ బస్టాండ్ తదితర మార్గంలో అధికారుల బృందం పరిశీలించి రోడ్డు పై గుంతలు ఉన్నచోట మరమ్మత్తులు చేయాలని, రోడ్డుపైన విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లను తొలగించాలని, రోడ్డుకు అడ్డంగా ఉండే చెట్లను కొమ్మలను తొలగించాలని అధికారులకు ఆర్డిఓ రామచందర్, డిఎస్పి లింగయ్య తెలిపారు. కొండ రెడ్డి పల్లి చెరువు వద్ద నిమజ్జనం సమయంలో రెండు క్రేన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వినాయక నిమజ్జనం మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీఎస్పీ గారు పోలీసులకు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సదుపాయం కల్పించాలని, గణేష్ శోభయాత్రలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు. అలాగే శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ విభాగం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్పి గారు తెలిపారు. గణేష్ నిమజ్జనం శాంతియుత, భద్రత వాతావరణంలో పూర్తి చేయడమే తమ లక్ష్యమని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్, ఫిషరీస్ తదితర అధికారుల బృందం పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయునిగా కె సురేష్




**దామరగిద్ద ఆగస్టు 22(ప్రజాజ్యోతి)** :ఉట్కూర్ బాయ్స్ ఉన్నత పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ గా ఉన్న కె సురేష్ ప్రమోషన్ పై మల్టీజోన్ టు దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలకు కు కేటాయించారు. శుక్రవారం పాఠశాలలో ఆయన ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది స్టాఫ్ సెక్రటరీ శంబులింగం నూతన ప్రధానోపాధ్యాయులు కె సురేష్ కు పూలమాల వేసి శాలువాతో సన్మానం చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు రత్నం రమేష్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డిలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో..హెలీ టూరిజం ఏర్పాట్లకు కృషి





- హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు
- హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు
- ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- సోమశిల, నల్లమల, అమరగిరి ఐలాండ్, ఈగలపెంట ప్రాంతాల్లో వెల్‌నెస్ స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన

**నాగర్ కర్నూల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**త్వరలోనే 68 కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్ కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల మన పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు.రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీకారం చుట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల వీఐపీ ఘాట్ బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్ట్ లు చేపడుతోంది. టూరిజం అభివృద్ధికి తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైంది. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తాం. తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం. అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉంది. ఏడాది లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నాం. కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సోమశిల- సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, తెలంగాణలో పర్యాటకంలో అగ్ర స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నల్లమల సర్క్యూట్ అభివృద్ధితో ఈ ప్రాంతం పర్యాటక హబ్ గా మారుతుందని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



**కల్వకుర్తి, ఆగస్టు22(ప్రజా జ్యోతి):** బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ ఆరోపించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## అంగన్వాడి భవనాలకు భూమి పూజ చేసిన అధికారులు



**నర్వఅక్టోబర్22(ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్ర కేంద్రంతో పాటు నాగిరెడ్డి పల్లె గ్రామాలలో అంగన్వాడి, గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి సంబంధిత ప్రత్యేక అధికారులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా నర్వ లో గజలమ్మ కాలనీలో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి, గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం, నాగిరెడ్డి పల్లెలో అంగన్వాడి భవన నిర్మాణా నికి భూమి పూజలు చేసి ప పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమాలలో పంచాయతీరాజ్. జిల్లా అధికారి హిరియా నాయక్, డి ఈ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ మల్లారెడ్డి, ఏవో అఖిల రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, రవీందర్ రెడ్డి, అయ్యన్న, మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు కవిత, తదితరులు పాల్గొన్నారు, ఇదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల వల్లే గ్రామం శుభ్రత గా ఉంటుంద పారిశుద్ధ్య కార్యక్రమాలలో వారిది కీలకమైన పాత్ర అని వారిని అభినందిస్తూ అధికారులు శాలువాలతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ కార్మికులు రామచంద్రి, ఎల్లప్ప, రాము, సామేలు, చింటూ చారి, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణం పెంపొందించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి..

కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సోఫీ, సంతయాదవ్...



**కల్వకుర్తి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** పర్యావరణం పెంపొందించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సోఫీ, సంతయాదవ్,లు కోరారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 19వ వార్డు కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సోఫీ, సంతయాదవ్,లు పూల మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణం సమతుల్యమవుతుందని అన్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీలో పచ్చదనం పెంపొందించడం కోసం ప్రతిఒక్కరు విధిగా తమ ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వరలక్ష్మి,19వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

**బి ఆర్ ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**అచ్చంపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** నిఖార్సయిన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అని బి ఆర్ ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉప్పునుంతల మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా సరిగా అందకపోవడంతో రైతన్నలు యూరియా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోకుండ దుర్మార్గమైన పాలన చేస్తుందని విమర్శించారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన గాలికి వదిలేసి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి విహార యాత్రలు చేస్తూ, గాలి మోటార్లలో నోట్ల మూటలు మోస్తున్నారన్నారు. అచ్చంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వారందరికీ నేను ఎల్లప్పుడూ అన్న లా తోడుగా ఉంటానని, ఎవరు కూడా అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతుంది, అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలను, 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్ళాలి రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, ఎడ్ల నర్సింహా గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, నాయకులు కట్టా గోపాల్ రెడ్డి, బాలు నాయక్, శోభన్ రెడ్డి, శంభు భాస్కర్, వెంకటయ్య, మల్లయ్య, కృష్ణయ్య, సవేందర్ సింగ్, సంతోష్ రెడ్డి, లింగమయ్య, ఖాజా, సుల్తాన్, అడ్వకేట్ గుజ్జ సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణయ్య, భగవంత్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కుంటుపడిన అభివృద్ధి..

**ఎమ్మెల్యే జిఎంఆర్**



**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని ప్రజాపాలన ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి మెరుగుపడిందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని ఫర్దిపూర్ గ్రామంలో 32 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ, అంగన్వాడి భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం చిన్న చింతకుంట మండలంకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా స్వయం ఉపాధికి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ లను, ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ళు దేవరకద్ర నియోజకవర్గాన్ని పాలించిన పాలకులు ఫర్దిపూర్ గ్రామంలో కనీసం గ్రామపంచాయతీ భవనాన్ని, అంగన్వాడి భవనాన్ని కూడా నిర్మించలేకపోయారని గత పాలకులపై ఆయన మండిపడ్డారు. ఒక వైపు ఆర్థికంగా రాష్ట్రం దివాళ తీసిన.ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసారని, ఆయన చెప్పారు. నియోజకవర్గంలో మొదటి విడతలో 3,650 ఇండ్లు మంజూరు చేసామని, ఆయన తెలిపారు. ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 500 బోనస్ మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు 50,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని కార్యక్రమాలను కేవలం 18 నెల్లలలో చేసి చూపించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న రాజమూరు గ్రామంలో సిసి రోడ్ పనులు ప్రారంభం..



**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామం లో పనుల జాతర కార్యక్రమం లో భాగంగా మూడ నిధులతో వేసిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆశ వర్కర్లని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ స్పెషల్ ఆఫీసర్ బలరాం, పంచాయతీ కార్యదర్శి , రామకృష్ణారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రగొల్ల ప్రేమ్ కుమార్ యాదవ్ ఓబిసి అధ్యక్షులు గోపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ గ్రామ పెద్దలు ఎర్రగొల్ల పాపన్న ఎర్ర గొల్ల ఆంజనేయులు మేదరి శ్రీనివాసులు కోన రాజశేఖర్ అంకిల రాములు గద్మల్ రాజేందర్ అల్లికురుమయ్య నత్తి కురుమయ్య అల్లి రాజయ్య చాకలి చంద్రయ్య మేదరి గోవిందు మేదిరి ఆంజనేయులు గొల్ల కృష్ణయ్య గద్మలి శ్రీను కృష్ణయ్య శివ కావాలి ఆంజనేయులు లడ్డు నత్తి రాములు పుల్లనుల రాజేందర్ ఎర్రగొల్ల ఆంజనేయులు పెద్దోళ్ల హనుమంతు గొల్ల వెంకటయ్య బోయిన కురుమయ్య జంగాల మొగులయ్య కావాలి రాజు జంగాల కృష్ణయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మానసిక వైకల్యంగల వారిని గౌరవించాలి

**-డిప్యూటీ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య**



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు శుక్రవారం కారువంగ గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక వైకల్యం చెందిన వ్యక్తుల పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలన్నారు.మన భారతదేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టంలోని అన్ని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు.వ్యక్తిగత హోదా,గౌరవం,స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి ఎలాంటి వివక్ష చూపరాదని, వ్యక్తులలో ఉండే తేడాలను,వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి వారిని గౌరవించాలని అన్నారు. వైకల్యంగల వ్యక్తులను హింసించిన,క్రూరంగా ప్రవర్తించిన, అసహ్యంగా మాట్లాడిన, అగౌరవపరిచిన వారికి జైలు శిక్ష ఉంటుందని,ప్రకృతి వైపరీత్యాల నుండి ఇతర అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ భద్రత కల్పించాలని,వారికి కూడా ఓటు హక్కు ఉంటుందని వారికి సంతాన ఉత్పత్తి,కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలన్నారు. వికలాంగులు తమ సమస్యల కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 నెంబర్ ను వినియోగించుకోవాలని, మరే ఇతర సమస్యలు, సందేహాలు ఉంటే ఉచిత న్యాయ సలహాలు, సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడ్వకేట్, పవన శేష సాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి. చల్మా రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారుజి

## కలెక్టర్ ని కలిసిన గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకిరామ్



**గద్వాల(ప్రజా జ్యోతి) ఆగస్టు 22:** గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ని కలిసిన గద్వాల నూతన మున్సిపల్ కమిషనర్ జానకిరామ్,గతంలో గద్వాలము న్సిపల్ ఇన్చార్జిగా కమిషనర్ గా పనిచేశారు.శుక్రవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# చిన్నమారూర్,గ్రామంలోని ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు..





విజృంభిస్తున్న దోమలు అంటు వ్యాధులు ,సందర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య,, సందర్శించిన?

-నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి

-చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

-మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తి జానీ

**చిన్నంబావి మండలం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి.మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య. ఆధ్వర్యంలో చిన్నమారుర్ గ్రామ ఎస్సీ కాలనీ లో మట్టి ఇండ్లలోకి వాన నీళ్ళు వచ్చిన కారణంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక గ్రామ పంచాయతీ అధికారుల కారణంగా వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులు.ఎదుర్కొంటున్నారు. ఎస్సి కాలనీలోని ఇళ్ల మధ్యలో వర్షపు నీరు మరియు జూరాల నీరు నిలిచి దుర్వాసనతో ప్రజలు అల్లాడుతున్న విషయము తెలుసుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామంలోని ఎస్సీ కాలనీ సందర్శించారు. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ వర్షపు నీటి నిలువలను దారి మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకు నీరేతిన్నట్టు ఉండటం బాధాకరమైన విషయమని అన్నారు. వర్షపు నీటి నిలువను దారి మళ్లించి ఎలాంటి అంటువ్యాధులు బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, క్లోరిన్ పిచ్చికారి చేయాలని అన్నారు. గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ గమనించాల్సిన అధికారులు లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గత 40 సంవత్సరాలు పైబడి చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు ఊరు విడిచి కొత్తగా స్థిరపడినా, ఇప్పటిదాకా ప్రభుత్వాలు గానీ, నేతలు గానీ పట్టించుకోకపోవడం రాష్ట్ర బిజెపి కురువ చిన్న మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వ మారిన గెలిచిన వారు ఈ ఊరిని ఒక్కసారి కూడా చూసే ప్రయత్నం చేయలేదు అని ఒకవేళ అలా చేస్తే ఈ కాలనీ ఇలా ఉండే పరిస్థితి ఉండకపోవచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు, ఇండ్ల మధ్యన వర్షపు నీరు, మురికినీరు చేరి దుర్వాసనతో దోమల కాటుకు అనారోగ్య బారిన పడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించని మండల అధికారులు అని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సొంత మండలం అయిన మంత్రి గారు ఒక్కసారైనా చిన్న మారుర్ గ్రామానికి వచ్చి ఎస్సీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నిలువ ఉన్న మురికి నీటిని, దుర్వాసన వస్తున్న ప్రజలు జీవిస్తున్న జీవన విధానాన్ని గమనించి సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్సీ కాలనీ లోనికి వర్షపు నీరు మరియు జూరాల నీరు రాకుండా తక్షణమే మరమ్మతులు ఏర్పాటు చేయాలని అధికారులను, నాయకులను ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గారు మంత్రిగా ఉన్నారు. సొంత మండలంలోని చిన్నమారుర్ గ్రామం సందర్శించి ఎస్సీ కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని కోరారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. ఇప్పటికే భూములు ఉన్నవారికి మరియు ఇండ్లు ఉన్న వారికి ఇళ్లు కేటాయించడం అన్యాయం. నిజంగా పేద ప్రజానీకానికే ఇళ్లు లభించేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో గ్రామస్తులు విద్యుత్ సమస్యలపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్తు సరఫరా అస్త వ్యస్తంగా ఉంది. రోడ్ల వెంట విద్యుత్ బల్బులు వెలగడం లేదు. గ్రామపంచాయతీ సెక్రటరీ లేక పోవడంతో సమస్యలు పరిష్కరించబడడం లేదు. చీకట్లో మేము జీవించడం తప్పదా అని వాపోయారు. చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు మంచి రోజులు కోసం ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, వనపర్తి జిల్లా ఓబీసీ కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, ఉగ్ర నరసింహ, హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, డిఎన్ రాము, తగరం కృష్ణయ్య, గ్రామ నాయకులు రామకృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు శ్రావణ శుక్రవారం

### శోభఘనంగా కుంకుమ పూజలుఅమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు

**జగిత్యాల :** మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి.జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించిశ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది.లలితమాతఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది.అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు.జగిత్యాల పట్టణంలోని చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాల యం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం...




**కల్వకుర్తి ఆగస్టు 22(ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై శుక్రవారం దేవరకొండ నుంచి జడ్చర్లకు సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ అదుపు తప్పి రోడ్డు డివైడర్ ను జాలినీ ఢీకొట్టింది.. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.తృటిలో తప్పిన ప్రమాదంతో చాలా సేపు రహదారిపై వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బంది ఏర్పడింది.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

## మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

మహిళల అభివృద్ధికి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 22:** మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళలను అభివృద్ధి పథంలో నడిపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో శనివారం నాడు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభివృద్ధి లో భాగంగా 2025-26 సంవత్సరానికి 137 మహిళా సంఘాలకు 9 కోట్ల 50 లక్షల చెక్కులను మండలంలోని మహిళా సంఘాలకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకోని ప్రతి రంగంలో వారిని ముందుండే విధంగా వారికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా ఉన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ఏపీడి శారద నాన్ ఫామ్ డిపిఎం రామ్మూర్తి గండీడ్ మండలం ఏపిఎం రజిత. మండల ఎమ్మార్వో మల్లికార్జున్ రావు మండల ఎంపీడీవో హరీష్ చంద్ర రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి. అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళా సంఘాల అధ్యక్షులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.